17

# గొప్ప గలిలయ పరిచర్య

## గలిలయకు వచ్చినది మొదలు పర్ణశాలల పండుగవరకు

**పరిచయం.** – ఎ. సమయము, స్థలము. – ఈ కాలం ఒక సంవత్సరం తొమ్మిది నెలల పరిమాణం కలది–ప్రభువైన యేసు పరిచర్యలో సగంకంటే ఎక్కువ ఉంటుంది. తొలి నెలలలో యెరూషలేముకు ఒకసారి వెళ్లాడు. గత ఆరు నెలలుగా గలిలయలోని ఉత్తరం, తూర్పు భాగాలకు మాటిమాటికి వెళ్లి వస్తుండేవారు. వీటిని మినహాయించి, గలిలయ దృశ్యంగా మారింది, క్రీస్తు పరిచర్యలో అతి ప్రాముఖ్యమైన భాగానికి కపెర్నహోము కేంద్రంగా ఉంది.

బి. గుణగణాలు. – అది (1) పని అత్యధికంగా జరిగిన కాలం. ప్రయాణాలతోను, ప్రేమ శక్తితో జరిగిన అద్భుతాలు, బహిరంగ చర్చలు, ఒంటరిగా ఉపదేశాలు, రాత్రులలో విశ్రాంతికి వెళ్లడం, లేదా పెందలకడనే ప్రార్థనకు వెళ్లడం అనేవాటితో నిండింది. (2) జన సమూహాల మధ్య అభిమానం. అన్ని భాగాలలోనుండి అన్ని తరగతులవారు ఆయన మాట మీద నిలబడ్డారు, దైవికమైన ఆయన శక్తిని వారు కన్నులారా చూచారు లేదా వారి వ్యక్తిగతమైన జీవితాలలో అనుభవించారు, మరియు యిందును బట్టి పట్టణాలలో ఆయన మార్గానికి ఆటంకాలు జరిగాయి గనుక తరచుగా ఆయన పల్లెప్రాంతాలకు వెళ్లేవారు. (3) పరిసయ్యుల, శాస్త్రుల విరోధ భావం అధికమయ్యింది, చివరికి హేరోదు అంతిపకూడా విరోధిగా మారాడు. (4) చివరి నెలలలో, జనసమూహాల మధ్య అభిమానం సన్నగిల్లింది, గలిలయనుండి వరుసగా వెనుకకు మరలారు.

### I. తొలి లేక సిద్ధపాటు దశ – శిష్యులకు యిచ్చిన రెండవ పిలుపు.

**1. నజరేతులో నిరాకరింపబడుట** (లూకా 4:14–30). – గలిలయ గ్రామాలన్నిటిలో బాలుడుగా యేసు నజరేతులో బాగా ప్రసిద్ధి చెంది, ప్రేమింపబడినవాడై ఉంటాడని ఎవడైనా అనుకుంటాడు. నజరేతునుండి ప్రభువైన యేసు తన బాప్తిస్మంకొరకు వెళ్లినది మొదలు ఒక నిండు సంవత్సరమైయుంటుందో లేక ఎక్కువ అయ్యుంటుందో. తనయందు విశ్వాసముండేలా ఆయన తన్ను వారికి అర్పించుకుంటాడు – అది యెరూషలేములో జరిగినట్టే. తన మార్గంలో ఒక ప్రధాని కుమారుని స్వస్థపరచడంతో కానాలో ఆయన రెండవ అద్భుతాన్ని జరిపారు (యోహాను 4:46–54), తన బాల్యంలోని యింటికి తిరిగి వచ్చేటప్పుడు ప్రయాణంలో ఆయన బోధించియుండవచ్చు. దానికి ప్రతిఫలము యెరూషలేములో ఎలాగో నజరేతులో కూడా అలాగే ఉంది. యౌవనంలో ఉన్న వడ్రంగి,

– వారికి బోధించడానికి ఎలాటి హక్కు కలిగియున్నాడు? ముప్ఫై సంవత్సరాలు ఎవరి మధ్య జీవించాడో వారే మొదటిగా ఆయనను చంపజూచారంటే వారి మూఢత్వానికి ఏమని అనుకోవాలో.

**2. కపెర్నహోము ఎన్నుకోబడింది** (మత్తయి 4:12–16). – నజరేతును విడిచి, యేసు కపెర్నహోమునకు వచ్చారు. గలిలయ సముద్ర తీరాన వాయవ్య దిశలో జన సాంద్రతతో కూడినదై వర్తక కేంద్రమైయున్న కపెర్నహోము గొప్ప గలిలయ పరిచర్యకు కేంద్రంగా ఏర్పడింది. దాదాపు రెండు సంవత్సరాల కాలంలో ఒక్కొక్కసారి ఎక్కువ వారాలు అక్కడ ఉండక మానలేదు. కపెర్నహోమునుండి ప్రయాణాలను సాగించారు; తిరిగి ఆయన అక్కడికే చేరుకున్నారు. ఈ కాలంలో ఆయనకొక ఇల్లు ఉన్నట్టయితే అది ఇక్కడే ఉంది.

**3. అద్భుతంగా చేపలు పట్టడం, శిష్యులను రెండవసారి పిలవడం** (మత్తయి 4:18–22; లూకా 5:1–11). – కపెర్నహోమును ఎన్నుకున్న కొద్ది కాలంలోనే, ప్రభువైన యేసు రెండవమారు ఘనంగా తన శిష్యులను పిలిచారు. అద్భుతంగా విస్తారమైన చేపలు పట్టిన సందర్భంలో వారు గట్టిగా ఒప్పించబడ్డారు. పేతురు, ఆంద్రెయ, యాకోబు, యోహానులు జాలరులే. వారిలో ముగ్గురు మొదటి అయిదుగురిలో ఉన్నారు (యోహాను 1:35–42). తరువాత పిలిచిన ఈ పిలుపు తొలి పిలుపుకు రెండు విషయాల్లో వ్యత్యాసంగా ఉంది. ఇది ప్రభువైన యేసుతో స్థిరంగా ముడివేసింది, మరియు పరిచర్యకు వారికి పిలుపునిచ్చింది. ఆయన చుట్టు వారు పోగవ్వడం. నిరంతరం వారు ఆయనకు శిష్యులై ఉండేలాగునను, భవిష్యత్తులో వారు ఆయనకు అపొస్తలులైయుండేలాగునను ఉండి, సిద్ధతా దశను ముగించింది.

## II. రెండవ దశ - అపొస్తలులను ఏర్పరచడం , కొండమీద ప్రసంగం.

**1. కపెర్నహోములో మరువదగని సబ్బాతు** (మార్కు 1:21–34). – తన నలుగురు శిష్యులతో ప్రభువు కపెర్నహోమునకు చేరుకున్నారు. తీవ్రమైన బహిరంగపు పరిచర్యలో వెంటనే ఆయన ప్రవేశించారు. ఆయన సమాజమందిరములోనికి వెళ్లి "జనులు ఆశ్చర్యపడునంత" శక్తితో ప్రసంగించాడు. అంతకంటే అత్యధికమైన ఆశ్చర్యాన్ని కలిగించింది ఏమంటే – అపవిత్రాత్మచే పీడింపబడిన వానిని బాగు చేయడం. ప్రభువు కపెర్నహోములో జరిపిన తొలి అద్భుతమది, మరియు దయ్యాన్ని వెళ్లగొట్టినట్టు చేసిన తొలి రికార్డు అది. అంధకార యుతమైన అధికారానికి సంబంధించిన వింత శక్తులపై విజయం సాధించడం కంటె అధికంగా జనుల గౌరవాన్ని చూరగొనగల అద్భుతాలు లేవనే చెప్పాలి (లూకా 4:36, 37; 10:17లను పోల్చి చూడు). దాని వెంట వారి యింటిలో పేతురు అత్తను బాగు చేయడంతో కొనసాగింది. సహాయం కొరకు వచ్చిన అనేకులను బాగు చేయడంలో పొద్దుగుంకింది, సబ్బాతు దినం ముగింపబడింది.

**2. గలిలయలో గొప్ప యాత్ర** (మార్కు 1:35–45). – పెందలకడనే ఏకాంత ప్రార్థనకు వెళ్ళగా, తన శిష్యులు వెళ్లి ప్రభువును కనుగొన్నారు జన సమూహాలను

తప్పించుకొనుటకు గాను, గలిలయలో ఆయన విస్తృతమైన ప్రయాణాన్ని సాగించి, ప్రతిచోటను దేవుని రాజ్య సువార్తను ప్రకటించుతూ, ప్రతిచోటను వివిధములైన వ్యాధులను స్వస్థపరచుచు సంచరించారు. దేశమంతా ఉత్సాహభరితమై పోయింది. పాలస్తీనాలోని ప్రతి ప్రాంతంనుండి జనులు ఆయన చుట్టు పోగయ్యారు (మత్తయి 4:24, 25). వివరంగా యివ్వబడిన ఒకే అద్భుతం కుష్ఠరోగిని శుద్ధునిగా చేయడం.

**3. పక్షవాత రోగిని బాగు చేయడంతో – వ్యతిరేకత ఆరంభమయ్యింది** (మార్కు 2:1–12). – ఒక పూర్తి సంవత్సర కాలం లేక అంతకంటె ఎక్కువ కాలం జనసమూహముల యొక్క అభిమానం ఎక్కువయ్యింది. అయితే ఆచారవంతులైన శాస్త్రులు పరిసయ్యులనే వారియొద్దనుండి వ్యతిరేకతతో కూడిన సణుగుళ్లు వినిపించ నారంభించాయి. పక్షవాయువు గలవానిని బాగు చేయుటతో వారి విమర్శ బయటికి వచ్చింది. ఆ సమయంనుండి, యెరూషలేమునుండియు, మిగిలిన స్థలములలోనుండియు అధికారుల గూఢచారులు ఆయనను కనిపెట్టనారంభించారు.

**4. మత్తయి పిలుపు అతని విందు** (మత్తయి 9:9–13; లూకా 5:27–32). – ఉన్నత స్థితిలోనున్న వారికి అభ్యంతరం కలిగించే మరొక కారణం ప్రభువైన యేసు చుట్టు గుమికూడే ప్రజలు. సుంకరులనే తెగ పేరాశగలవారై జనులను కొల్లగొట్టుకునేవారు. మరియు, రోమా ప్రభుత్వానికి సాధనాలుగా ఉన్నందున, వారు యూదులచేత తృణీకరింపబడుతూ ఉండేవారు. వారిలో ఒకడైయున్న మత్తయి లేక లేవి, ప్రభువైన యేసుకు శిష్యుడయ్యాడు. అతడు తన యజమానునికి ఒక గొప్ప విందు చేసాడు. అందులోని అనేకులైన సుంకరులును, పాపులును ఆ విందుకు పిలువబడిరి. పరిసయ్యులు చేసే విమర్శనుబట్టి – "నేను పాపులనే పిలువవచ్చితినిగాని నీతిమంతులను పిలువ రాలేదు" (మత్తయి 9:13; మార్కు 2:17; లూకా 5:32) అనే రమ్యమైన మాటలకు మనం రుణపడియున్నాం.

**5. యాయీరు కుమార్తె స్పష్టతకొరకు చేయబడిన అద్భుతం** (మార్కు 5:22–43). – ప్రభువైన యేసు తన శక్తిని వ్యాధి, ప్రకృతి, దయ్యములమీద కనుపరచారు. మరణం మీద తన శక్తిని ఆయన రుజువుపరచవలసియుంది. మత్తయి చేసిన విందు సమయంలో లేదా దాన్ని వెంబడించిన చర్చలో కపెర్నహోములోని సమాజ మందిరపు అధికారి తన కుమార్తె పక్షంగా విన్నపం చేయడం కొరకు ఆయన వద్దకు వచ్చాడు అతని కుమార్తె చావ సిద్ధమైయుంది. అలాటి విన్నపాన్ని ప్రభువు ఎన్నడూ వినకుండపోలేదు. ఆ మార్గంలో రక్తస్రావ రోగియైన స్త్రీ శుద్ధిచేయబడింది. ఇలాటి అద్భుతాన్ని అందరికి తెలుపుటకు చేయబడిన అద్భుతమని సరిగా పిలువబడింది. యాయీరు యింటికి వచ్చేసరికి అతని కుమార్తె శాశ్వతంగా నిద్రపోయింది; అయితే పాపము, సమాధి అనేవాటినుండి విమోచించుటకు వచ్చిన ప్రభువు ఆమెను సజీవంగాను, మంచిగాను తిరిగి ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.

**6. రెండవ పస్కా పండుగ** (యోహాను 5:1–47). – మత్తయి, మార్కు, లూకాలు ఒకే పస్కా పండుగను ప్రస్తావించారు, అది ఆయన సిలువ వేయబడినది. యోహాను 5:1లోని యూదుల "పండుగ" పస్కా పండుగయైయున్నట్లయితే, మొత్తంమీద యోహాను

నాల్గు పండుగలను ప్రస్తావించాడు. ఏదియేమైయున్నా, ఆయన పరిచర్యలోని ఈ సందర్భంలో ప్రభువు యెరూషలేమును సందర్శించాడు. అక్కడ రికార్డు చేయబడిన ఒకే ఒక సంఘటన, బేతెస్థ అనే కోనేటివద్ద నిస్సహాయుడైన ఒక మనిషిని స్వస్థపరచుటయే. అది సబ్బాతు దినం, మరియు అయిదవ అధ్యాయంలో యూదుల విమర్శ సవిస్తరంగా చర్చించబడింది.

**7. సబ్బాతును గురించిన మిగతా విమర్శ** (మత్తయి 12:1-14). – యేసు శిష్యులు గలిలయకు తిరిగి వస్తూ, సబ్బాతు దినాన గోధుమలనో, బార్లీనో మొదళ్ళను తుంపుకొని తింటూ వచ్చారు. అది కపెర్నహోములోనో, లేక మార్గమధ్యంలో ఏదో ఒక గ్రామంలోనో విశ్రాంతి దినమున ఊచ చెయ్యి గలవానిని స్వస్థపరచినందుకు యేసు విమర్శింపబడ్డారు. ఈ చివరి సందర్భంలోనైతే ఆయన శత్రువులు ఆయన్ను పట్టుకొని చంపాలన్నంతవరకు వెళ్లారు –ఇది వారి మతాచారపు మూఢత్వానికి వ్యర్థతకు స్పష్టమైన ఉదాహరణ.

**8. పన్నిద్దరు మరియు కొండమీద ప్రసంగం** (మత్తయి 5-7). – ప్రభువైన యేసు వ్యక్తిగత పరిచర్య ఎంతటి శక్తివంతమైనదైయున్నా, అది బహు క్లుప్తంగానే ఉంది. దాని ప్రభావం స్థిరంగా నిలిచి ఉండాలంటే, గంభీరమైన దాని వాస్తవాలకు తర్ఫీదుపొందిన యోగ్యులైన సాక్షులు, ఏర్పడడం అవసరం. ఈ ఉద్దేశంకొరకు, తన శిష్య బృందంలో నుండి ప్రభువు పండ్రెండు మందిని ప్రత్యేకమైన తర్ఫీదు కొరకును, బోధ కొరకును నియమించుకున్నారు.[1]

అటు తరువాత కొండమీద ప్రసంగమని ప్రసిద్ధిని పొందినది అనుసరించింది. బహిరంగంగా ప్రభువు మాట్లాడిన దానిలో మనకు లభించే అతి పెద్దది అదే (కావచ్చు). తన రాజ్యముయొక్క సూత్రాలకు సంబంధించిన గంభీరమైన క్లుప్త సందేశం అది. అందులో దానికి సంబంధించిన ప్రాథమిక సత్యాలతోపాటు సీనాయిలో యివ్వబడిన ధర్మశాస్త్రానికిని, ఆయన రాజ్యానికిని సంబంధించిన వ్యత్యాసాలు కలిగియుంది. ఆ పన్నిద్దరికిని, శిష్యులలో అనేకులకును అది అందించబడింది. అయితే ఆయా స్థలాలనుండి కూడివచ్చిన మిశ్రిత జనసమూహము మధ్య అది యివ్వబడింది. ప్రభువు పరిచర్యలో పన్నిద్దరిని ఏర్పరచు కొనడం, కొండమీద ప్రసంగము అనేవి మలుపు తిరిగిన బిందువుల్లా నిలిచియున్నాయి. జాతీయ చట్ట బోధకులు ఆయనను నిరాకరించారు, కాని కొండమీద ఆయన తెలిపిన వాటిలో, "నేను మీతో చెప్పునదేమనగా" అని నొక్కి చెప్పిన వాటినిబట్టి నూతన క్రమం సమీపంగా ఉన్నదన్న విషయం జనుల గుర్తింపుకు (బహిరంగంగా) వచ్చింది.

## III. మూడవ దశ - ఉపమాన బోధను అనుసరించడం.

**1. కొనసాగించిన ప్రయాస.** – తన గొప్ప మిషినెరీ పనిని కపెర్నహోములోను దాని చుట్టుపట్లను ప్రభువు కొనసాగించారు. రోమా శతాధిపతి సేవకుని స్వస్థపరచడంలో (మత్తయి 8:5-13) అన్యజనునియందు గొప్ప విశ్వాసం కనుగొనడానికి అవకాశం ఏర్పడింది, తన రాజ్యం సార్వత్రికమైనదనే ప్రవచనపు క్షణ దర్శనానికి ఉదాహరణ లభించింది. నాయీనులోని విధవరాలి కుమారుని బ్రతికించడంతో, మృతులలోనుండి

ఆయన రెండవమారు లేపడం జరిగింది (లూకా 7:11-17). ప్రభువైన యేసు పరిచర్య అంతటిలో చాలా మనస్సును కరిగించే సంఘటనలు – ఈ కాలానికి సంబంధించి నవైయున్నాయి. పరిసయ్యుని (భోజనపు) బల్లదగ్గర పశ్చాత్తాపముతో కూడిన యొక స్త్రీ తన కన్నీళ్లతో యేసు పాదములు కడిగి మిగుల విలువైన అత్తరుతో ఆయనను (అభిషేకించడం) సత్కరించడం జరిగింది (లూకా 7:36-50). ఆతిథ్యం అందుకునే ప్రభువును ఆతిథ్యమిచ్చేవాని విమర్శ యిద్దరు అప్పులవారిని గూర్చిన రమ్యమైన పాఠానికి పిలుపునిచ్చింది.

**2. యోహానుకు ప్రభువు పంపిన రుజువు** (లూకా 7:18-35). – ప్రభువైన యేసు యూదయను విడిచి వెళ్లడానికి ఒక కారణం యోహాను చెరలో వేయబడడమే. మృత సముద్రానికి తూర్పు తీరాన "నల్లకోటలో" ఒక సంవత్సరంగా పక్షిరాజువంటి యోహాను ఆత్మ బంధింపబడింది. ప్రభువైన యేసు బాప్తిస్మ సమయంలో ఆకాశము తెరువబడుటయు చూచాడు ఆయన మెస్సీయాయైయున్నాడనే దైవికమైన స్వరం విన్నాడు. అయితే చేస్తాడని యోహాను కనిపెట్టిన పనిని ప్రభువైన యేసు చేయలేదు. హేరోదులు, పిలాతులు, కయిపాలు యింకా అధికారంలోనే ఉన్నారు. ఆయన దేశాన్ని ఎందుకు మార్చి వేయలేదు, పొట్టును అగ్నితో ఎందుకు దహించలేదు, నీతిలో ఎందుకు పాలించలేదు? ఇలాటి ఆలోచనలతో ఒకవేళ యేసువద్దకు తన శిష్యులలో యిద్దరిని, "రాబోవు వాడవు నీవేనా, మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా?" అని అడగడానికి బాప్తిస్మమిచ్చు యోహాను పంపాడు. తాను చేస్తున్న మేలైన కార్యాలను గూర్చిన సమాచారంతో వారిని పంపి, అధికమైన పొగడ్తను ఆయన యోహానుకు యిచ్చాడు.

**3. ఉపమానాలతో బోధించడానికి పూనుకొనడమయ్యింది** (మత్తయి 8; మార్కు 4:1-34). – ప్రభువు ఉపమానాల గొప్ప సముదాయానికి మనం చేరుకున్నాం. ఇంకా రెండు సముదాయాలు వస్తాయి, ఒకటి పెరియా పరిచర్యలోను, మరొకటి ప్రభువు బహిరంగ పరిచర్యలోని చివరి దినాన చెప్పబడ్డాయి. ఉపమానాల ద్వారా ఉపదేశించడం ఆయన శిష్యులకు ఆశ్చర్యాన్ని కలిగించింది (మత్తయి 13:10). అత్యధికమౌతున్న వైరుధ్యం శాస్త్రులు పరిసయ్యులయొక్క నిరీక్షణలేని వేషధారణలో దీని రహస్యానికి తాళముంది. అద్భుతం వెంట అద్భుతం చేయబడుతునే ఉంది; అయినా ఆ శక్తిని వారు దయ్యముల అధిపతికి – ఆరోపించారు (మత్తయి 12:22-37), మరియు సిగ్గుమాలినవారై ఆయన నుండి సూచక క్రియ చూడగోరుతారు (మత్తయి 12:38-45). వారి పాపపు అత్యధికతను పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన పాపమని దాన్ని వ్యక్తపరచారు, దానికి క్షమాపణలేదు. ఆ నాయకులతో అధికంగా సంఘర్షణ పడకుండుటకుగాను ఆయన ఉపమానాలతో బోధింపనారంభించారు, వాటిని ఆయన తన శిష్యులకు రహస్యంగా వివరించారు (మత్తయి 13:10-16). మరో కారణమేమంటే, తన పాఠాలకు అందాన్ని, శక్తిని అవి కల్పిస్తాయనేది నిస్సందేహం. శాస్త్రులు, పరిసయ్యుల ఎదిగే వైరుధ్యంతో ఆయన ఉపమానాలను ఉపయోగించడానికి సంబంధం ఉంది.

## IV. నాల్గవ దశ - కపెర్నహోములోని సమాజమందిరంలో ప్రసంగం.

**1. తుఫాను సద్దణగించబడింది మరియు గదరెనియ దయ్యాలు** (మత్తయి 8:18-34). - ఉపమానాల దినం ప్రభువుతో ఒక గొప్ప దినంగా ఉండేది. ఆయన దయ్యాలతో పోరాడారు, శత్రువులు పన్నాగాలు పన్నారు, స్నేహితులు ఆయనను వెదికారు, మృత్యువు లేని ఉపమానాలతో ఆయన దినాన్ని ముగించేవారు. తన ప్రయాసలతో అలసిపోయి, ఆ సరస్సును దాటాలని ఆదేశించారు, మొదటిగా రికార్డు చేయబడిన మార్గం, అయితే అది కడపటిది కాదు. ఎదురు చూడని తుఫాను, భయంకరమైన స్థితి, నెమ్మదిగా పోయిన (వారి) ప్రభువు యొక్క నిద్ర, "నిమ్మళించ" (మార్కు 4:39; మత్తయి 8:26; లూకా 8:24లను కూడా చూడు) మని ఆయన సముద్రాన్ని గద్దించడం, వెంటనే గాలియు అలలును నిమ్మళించడం మిక్కిలి సొగసుగా వర్ణించబడ్డాయి. ఒక అద్భుతం మరొక అద్భుతంకంటే గొప్పది కాకపోయినా, తక్కిన వాటికంటే కొన్ని చూచిన వారికి ఆశ్చర్యాన్ని భయాన్ని కలిగించాయి. ఈ సందర్భంలో, "ఈయన ఎలాటివాడో గాలియు సముద్రమును ఈయనకు లోబడుచున్నవే" (మత్తయి 8:27; మార్కు 4:41; లూకా 8:25లను కూడా చూడు) అని ఆశ్చర్యపోయారు. తూర్పు తీరాన జనులు ఆశ్యర్యపోయే మరొక అద్భుతాన్ని ప్రభువు చేశారు,[2] దయ్యములు పట్టిన యిద్దరు ఆయనను కలిసికొన్నారు, వారిలో సేన అను దయ్యములు పట్టినవాడు. ఆ భయంకరమైన దయ్యములు పట్టినవాడు స్వస్థచిత్తుడై వస్త్రములు ధరించుకొని కూర్చుండియుండడం చూచి గదరేనీయులు ఆశ్చర్యపడ్డారు, కాని వారి పందులు పోయినందుకు కోపగించుకున్నారు, ఆ తీరాన్ని విడిచి వెళ్లుమని వారు మనవి చేయగా వారి విన్నపమునంగీకరించిన ప్రభువు తిరిగి పశ్చిమ తీరానికి వచ్చారు.

**2. పన్నిద్దరి తొలి ప్రచారం (పని)** (మత్తయి 9:35-11:1). - గలిలయకు తిరిగి వచ్చిన తరువాత, తన బాల్య దినాల యింటికి రెండవ సారి వెళ్లారు; అయితే నజరేతువారు మరోసారి ఆయనను నిరాకరించారు. ఇంకా పని కొనసాగవలసి ఉంది. ఒకనికి అది బహు గొప్ప పనియై ఉంటుంది. ప్రకటించడానికి తర్ఫీదు పొందేవారుగా ఆ పన్నిద్దరికి యిది సమయమైయుంది. అందునుబట్టి వారిలో యిద్దరిద్దరినిగా గలిలయ అంతయు సంచరించి సువార్త ప్రకటించడానికిని అద్భుతములు చేయడానికిని శక్తినిచ్చి పంపారు. ఆ సమయంలో ప్రభువు తన సొంత ప్రయాసను కొనసాగిస్తునే ఉన్నారు. తన పరిచర్యవలె, యోహాను పరిచర్యవలే, ఆ పన్నిద్దరి పరిచర్యయు కేవలం సిద్ధపరచు పరిచర్యయే అయ్యింది. నశించిన గొర్రెలైన ఇశ్రాయేలు యింటివారికే అది పరిమితి చేయబడింది, మరియు, "పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి" (మత్తయి 3:2; 4:17; మార్కు 1:14బి, 15లను కూడా చూడు) అనేది దాని భావమైయుంది.

**3. స్నానికుడైన యోహాను మరణం** (మత్తయి 14:1-12). - ఈ సందర్భంలో, కొద్ది కాలానికి ముందు సంభవించిన యోహాను మరణం దాఖలు చేయబడింది. హేరోదు అంతిప తన సహోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను వివాహము చేసికొన్నాడు.

అధిపతి  పాపము విషయంలో అతని గద్దించడానికి యోహాను వెనుకాడలేదు. ఇందునుబట్టి హేరోదియ నెమ్మదిగా ఉండలేదు సరిగదా, మొదట యోహానును చెరలో వేయించేవరకు, ఆ తరువాత అతని చంపించేవరకు ఆ అయోగ్యురాలు హేరోదును నెమ్మదిగా ఉంచలేదు. ప్రభువు చేసిన ఘనమైన కార్యములు హేరోదు చెవికి వచ్చినప్పుడు – "ఇతడు బాప్తిస్మమిచ్చు యోహాను; అతడు మృతులలోనుండి  లేచియున్నాడని" అతడన్నాడు.

**4. అయిదువేల మందికి ఆహారమిచ్చుట, జీవాహారాన్ని గూర్చిన ప్రసంగం** (యోహాను 6). – పన్నిద్దరు గలిలయలో సంచరించి తిరిగి వచ్చారు. జన సాంద్రత తక్కువగా ఉన్న సరస్సుకు తూర్పు భాగానికి ప్రభువు ఆయన శిష్యులును విశ్రాంతి కొరకును బోధ కొరకును వచ్చి చేరుకున్నారు. అయితే జనసమూహములు ఆయన చుట్టూ మూగారు ఆయన వారికి యింకా బోధ వినిపించారు. రాత్రి సమీపించింది; జనులు తమ యిండ్లకు దూరంగా ఉండిపోయారు, తినడానికి వారికి ఏమిలేదు. మానవుని ప్రతి అవసరత విషయములో జాలిగలిగిన ప్రభువు ఆ జనసమూహమంతా తృప్తిగా తినువరకు ఆ అయిదు రొట్టెలను, రెండు చేపలను విస్తరింపజేశారు. ఆయన పొందిన అభిమానానికి అది శిఖరాగ్రమైయుంది. ఆయనను రాజుగా చేయడానికి జనులు పూనుకున్నారు. మూడవ శోధన అసన్నమైయుంది. అయితే యేసు వారు కావాలనుకున్న మెస్సీయా కాదు. జన సమూహాలను పంపివేసి, పన్నిద్దరిని సముద్రము దాటివెళ్లేలా ఆజ్ఞాపించి, ఒంటరిగా ఆయన కొండకు వెళ్లారు. ఆ మధ్యరాత్రి తుఫానులోగుండా సముద్రంమీద నడుచుకొంటూ వారియొద్దకు వచ్చారు. అయిదు వేలమందికి ఆహారం పెట్టడం అనేది సువార్త రచనలన్నిటిలో దాఖలు చేయబడింది. దానినుండి ఉద్భవించి, కపెర్నహోము సమాజమందిరంలో చేయబడిన ప్రసంగాన్ని యోహాను భద్రపరచాడు. అందులో జీవాహారమును నేనేయని ప్రభువు వివరించారు. తాము కావాలనుకున్న మెస్సీయా ఆయన కాదన్న విషయాన్ని జనసమూహము చూడనారంభించింది. (నీచమైన) హీనమైన వారి కోర్కెలకు ఆయన తన్ను అప్పగించుకొనియుండి, భౌతికమైన రాజుగానుండి ఆయన సంతుష్టి చెందియున్నట్టయితే, ఆయన అత్యున్నతమైన అధికారానికి వెళ్లియుండే వాడే. ఆయన అందుకు రాలేదు సుమీ. మానవ విమోచనా మార్గము, ఆయనకు సిలువ మార్గమే.

కపెర్నహోము సమాజమందిరంలోని ఈ గొప్ప ప్రసంగం, ప్రభువైన యేసు జీవితంలో మరొక మలుపు తిరిగే పాయింటుగా నిలిచియుంది. "అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుక తీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు" (యోహాను 6:66). శాస్త్రులును, పరిసయ్యులును ఆయనను ద్వేషించారు. గెదరేనీయులును, నజరేతువారును ఆయనను నిరాకరించారు; హేరోదు అంతిప ఆయనయందు అపాయకరమైన  అభిలాష కనుపర్చనారంభించాడు, యిప్పుడైతే తన సొంత శిష్యులే ఆయననుండి తొలిగిపోయారు, నిరాశ చేసికొని మరెన్నడు వెంబడించలేదు.

## V. అయిదవ దశ - పర్ణశాలల పండుగయొద్ద చివరిగా ఆయన గలిలయను విడిచిపోయారు.

**1. పొడవు.** – తన పరిచర్యలో మూడవ పస్కాకు ఆయన హాజరు కాలేదు. అయిదు వేలమందికి ఆహారం పెట్టే సమయంలో అది వచ్చింది (యోహాను 6:4). గనుక గలిలయ పరిచర్యలోని ఈ చివరి దశ రమారమి ఆరునెలలు కొనసాగింది – ఏప్రిల్‌నుండి అక్టోబరువరకు.

**2. క్రొత్త దృశ్యాలు.** – ఈ కాలము క్రొత్తవియు, మనస్సున నిలుచునట్టు చేయునవి యునైన దృశ్యాలను చూపుతుంది.

ఎ. అది సంచార కాలము. – ఫొనీషియా, బాషాను జిల్లా, దెకపొలి అనే ప్రాంతాలను ఒకదానివెంట ఒకటిని ప్రభువు తిరిగి వచ్చారు. అయినప్పటికి, గలిలయలోని ఆయన పరిచర్యను మాత్రం ఆయన సంపూర్ణంగా వదలిపెట్టలేదు.

బి. ఒంటరితనం. – జన సమూహాలకు ఆయన కావాలని దూరంగా ఉన్నారు; తన పన్నెండు మందితోనే కాలం గడపడానికి ఆయన కోరుకున్నారు.

సి. బహిరంగము కాని బోధ. – కొన్ని అద్భుతములును, కొద్దిగా బహిరంగ ఉపదేశమును రికార్డు చేయబడ్డాయి. ఆ పన్నిద్దరిని తన రాజ్యపు ప్రాథమిక సూత్రాలతో తర్ఫీదునిస్తూ, దగ్గరపడుతున్న తన మరణం కొరకు వారిని ఆయన సిద్ధపరుస్తున్నారు. (మత్తయి 16:21–23; 17:9; మార్కు 9:30–32లను పోల్చి చూడు).

**3. ఫినీషియాను సందర్శించుట** (మత్తయి 15:21–28). – సకలదేశ జనులను రక్షించడానికి వచ్చిన ప్రభువు తన సొంత ప్రజలను దాటి ఒక సారి మాత్రమే వెళ్లారు. తూరు సీదోనులకు చెందిన స్త్రీ కుమార్తెను స్వస్థపరచిన ఒక సంఘటనయే రికార్డు చేయబడింది. ఆమె విశ్వాసము అంత వినయంతో కూడిందిగాను, జయింపలేనిది గాను ఉందంటే, పరిసయ్యుల వేషధారణనుండియు, గలిలయుల చంచల స్వభావమునుండియు ఆయనను విశ్రమింపజేసింది. తూరు సీదోనులగుండా ప్రభువు సంచరించినప్పుడు, దెకపొలికి ఆయన తిరిగి ప్రయాణం చేశారు. ఇక్కడ మరోసారి ఆయన చుట్టు జనసమూహాలు పోగయ్యారు. మరోసారి నాల్గువేల మందికి అద్భుతరీతిగా భోజనం పెట్టారు. సరస్సు దాటి తిరిగి ఆయన గలిలయకు వచ్చారు. గలిలయలోని ఆయన పరిచర్య చివరి దశలో, అంతిప హేరోదుయొక్క భూభాగానికి వెలుపల ఆయన విస్తృతంగా సంచారం చేసినా, గలిలయనే ఆయన కేంద్రంగా ఉంచుకొని, అక్కడనుండి వెళ్లి తిరిగి అక్కడికే వస్తూ వుండేవారు.

**4. ఫిలిప్పుదైన కైసరయకు; గొప్పదైన ఒప్పుకోలు** (మత్తయి 16). – ప్రభువైన యేసు గలిలయకు తిరిగి రాగా, సద్దూకయ్యులచే బలపరచబడినవారై, పరిసయ్యులు వారి దాడులను సరికొత్తవిగా చేశారు (మత్తయి 16:1–4); హేరోదు పిలిప్పు భూభాగంలో ప్రభువు సంచరించ నారంభించినప్పుడు పరిసయ్యుల "పులిపిండిని" గూర్చి జాగ్రత్తగా ఉండుడని సత్య నిష్ఠతో ఆయన తన శిష్యులను హెచ్చరించారు.

ఆయన పరిచర్య అంతము సమీపమైయుంది. తాను మెస్సీయానని పద్ధతి ప్రకారం

ప్రభువు ఎన్నడూ చెప్పుకోలేదు. ఆయన జరిగించిన కార్యాలనుబట్టి, బోధించిన సత్యాలనుబట్టి, ఆయన జీవించిన విధానాన్నిబట్టి మానవుల మనస్సుల్లోనికి ఆ సత్యం నెమ్మదిగా రావాలని ప్రభువు కోరుకున్నారు. అయితే ఫలితాలను పరీక్షించే సమయం అసన్నమయ్యింది – మరియు వారు నిశబ్దంగా ఒప్పింపబడినది బహిరంగమైన ఒప్పుకోలుగా మారవలసియుంది. కొంతకాలం ప్రభువు ఒంటరిగా ప్రార్థనలో గడిపిన పిమ్మట, ఆ పన్నిద్దరిని ఆయన రెండు ప్రశ్నలు అడిగారు:

"మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారు"? (మత్తయి 16:13; మార్కు 8:27; లూకా 9:18లో పోల్చి చూడు).

దానికి పలురకాలైన జవాబులు వచ్చినందున ఆయనను ఆయన పనిని జనులు గ్రహింపలేకపోయారనేది స్పష్టంగా చూపబడింది.

"నేను ఎవరినని మీరు చెప్పుకొనుచున్నారు?" (మత్తయి 16:15; మార్కు 8:29; లూకా 9:20) అని ఆయన వారినడిగారు.

"నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువు" అనే బదులు వారినుండి వచ్చింది (మత్తయి 16:16; మార్కు 8:29; లూకా 9:20లను కూడా చూడు).

ఈ ఒప్పుకోలుయొక్క ప్రాముఖ్యాన్ని అతిశయోక్తిగా మార్చడం అసాధ్యం. ఒకవేళ, వారు కూడా సత్యాన్ని గ్రహించలేదనుకో! (అప్పుడో?).

అక్కడ మాట్లాడింది పేతురు; అది తనకొరకే కాదు, కాని పన్నెండుగురి కొరకు. అప్పుడు ప్రభువైన యేసు పని విఫలం కాలేదు. తన చుట్టునున్న చిన్న వృత్తంలో తన భవిష్యత్ సంఘంయొక్క మొలకలను ఆయన చూస్తూ, నిజమైన "అపొస్తులుల సిద్ధాంత"మైయున్న – పేతురు ఒప్పుకోలునందలి సత్యం మీద దాన్ని కట్టనైయున్నాడు. అయితే, ప్రస్తుతానికి అది ప్రచురింపబడకూడదు. తాను మెస్సీయా అనే సత్యానికి వారిని అప్పగించి, తాను మెస్సీయా అయ్యుండడానికి – తాను ఉపేక్షింపబడి, మృతినొంది, లేచుటతో కూడియున్నట్టు ఆయన వారికి బయలుపరచనారంభించారు. పేతురు యింకను శరీర సంబంధమైన పొత్తిగుడ్డల భావంతో దాన్ని ప్రతిఘటించాడు. "సాతానా నా వెనుకకు పొమ్ము ..." (మత్తయి 16:23; మార్కు 8:33) అని వారి యజమానుడు వెంటనే గద్దించి, తన శిష్యులు కూడా తమ్మును తాము ఉపేక్షించుకొని, కిరీటాన్ని ధరించకముందు తమ సిలువను ఎత్తుకొనవలసిన అవసరమున్నట్టు ఒక పాఠాన్ని ఆయన వారికి వివరించాడు.

**5. రూపాంతరం** (మత్తయి 17:1-13). – ఈ కాలమంతటిలో చీకటి కమ్ముతున్న నీడలోనే ప్రభువైన యేసు నడిచారు. ఆయన వెనుక, గలిలయులచే ఆయన నిరాకరింప బడిన స్థితి; ముందు, సిలువ; అయినా తన చుట్టు, యింకా నమ్మకంగా ఉన్న శిష్యుల బృందం; ఆయనకు పైన మార్చబడని తండ్రి ప్రేమ ఉన్నాయి. గలిలయలోనున్న తన శత్రువులను తిరిగి ఎదుర్కొన వెళ్లకముందు, అంతకుమించిన విరోధులైన శత్రువులు యూదయలో ఉన్నారు, గంభీరమైన దైవ సన్నిధి తనతోకూడ ఉన్నట్టు గుర్తు తన్ను అంగీకరించినట్టు ఉత్తరవాదమిచ్చింది. రూపాంతరపు దృశ్యం సాక్షికంగా శిష్యుల కొరకు ఉద్దేశింపబడింది, కాని ప్రధానంగా అది వారి యజమానుని కొరకే. తాను ఏర్పరచుకొన్న – పేతురు, యాకోబు, యోహానులచే అది దర్శించబడింది. ప్రార్థనయందు తీవ్రముగా

ఆయన నిమగ్నమైయున్నప్పుడు, మానవ ముసుగులను ఛేదించుకొంటూ, పరలోకపు ప్రకాశముతో ఆయన ముఖమును, వస్త్రములును కప్పబడ్డాయి. పాత నిబంధనకు మధ్యవర్తియైన మోషే, గొప్ప సంస్కర్తయైన ఏలీయాలు ఆయనతో యెరూషలేములో జరుగబోవు నిర్గమమును గూర్చి మాట్లాడుతున్నారు. యొర్దాను వద్ద జరిగినట్టే – "ఈయన నా ప్రియకుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను" (మత్తయి 17:5; మార్కు 9:7; లూకా 9:35లను కూడా చూడు) అని "ఈయన మాట వినుడి" అనే సందేశం కూడా ప్రాముఖ్యంగా అందు చేర్చబడింది. అది నిజంగా అతి ప్రాముఖ్యమైన దర్శనం లేక దృశ్యం. ఆ దృశ్యం అపొస్తలుని యొక్క జ్ఞాపకంలో బహు దీర్ఘకాలం మెదిలింది. (2 పేతురు. 1:16–18). అక్కడ ప్రవక్తలు, అపొస్తలులు పాత, క్రొత్త నిబంధనలు పరలోకము, భూలోకము కలిసికొన్నాయి. దరిదాపుగా ఫలరహితమైన పరిచర్యగా ఉన్నా, ప్రభువైన యేసునకు – తండ్రి తనతో కడవరకు ఉంటాడనే అభయమైయుంది. తన శిష్యులకు తమ ఒప్పుకోలు తప్పుకాదని, వారి విశ్వాసం తప్పు వ్యక్తి మీద ఉంచలేదని; అక్కడనుండి తాము ప్రకటించేది మోషేనుండికాక, క్రీస్తునుండి విన్నదే ప్రకటించాలని – అది తెలియజేసింది. అయితే వారి పెదవుల మీద తాతాల్కిక నిశ్శబ్దము అనే ముద్ర వేయబడింది. ఆ దర్శనము యొక్క సంపూర్ణమైన భావము పునరుత్థానము, ఆరోహణమనే వాటి వెలుగులోనే చూడాలి. రూపాంతరపు కొండనుండి దిగివస్తూ, చాంద్రరోగియైన ఒకని స్వస్థపరచి, ఆయన కపెర్నహోమునకు వచ్చి, యెరూషలేములో సంభవించబోవు మహా విపత్తు కొరకు తన శిష్యులను యింకను సిద్ధపరచుతూ ఉన్నారు.

**6. గలిలయలోని పరిచర్య ముగింపు.** – ప్రభువైన యేసు యింకా ఎక్కువ కాలం గలిలయలో నిలిచియుండలేదు. ఆయన గొప్ప పని అక్కడ జరిగింది. జన సమూహాలను తప్పించుకుంటూ, అద్భుతలేవైనా కొద్దిగానే జరిగించుతూ, తన రాజ్యము ఆత్మసంబంధమైనదనే వాస్తవంతో యింకను తన అపొస్తలులను ఒప్పించుతూ, అందులో ప్రవేశించడానికి పసిబిడ్డవంటి స్వభావం కలిగియుండాలని ఆయన వారికి నేర్పిస్తున్నారు. (మత్తయి 18:1–14). పర్ణశాలలనే గొప్ప పండుగ సమీపమైయుంది, తన కొద్దిమందితో సమరయగుండ మరొకమారు ఆయన యెరూషలేమునకు వచ్చారు.

---

సూచనలు

[1]అపొస్తలులయొక్క నాల్గు లిస్టులు యివి:

| మత్తయి 10:2–4 | మార్కు 3:16–19 | లూకా 6:14–16 | అపొ. 1:13 |
|---|---|---|---|
| సీమోను పేతురు | సీమోను పేతురు | సీమోను పేతురు | సీమోను పేతురు |
| అంద్రెయ | యాకోబు | అంద్రెయ | యాకోబు |
| యాకోబు | యోహాను | యాకోబు | యోహాను |
| యోహాను | అంద్రెయ | యోహాను | అంద్రెయ |
| ఫిలిప్పు | ఫిలిప్పు | ఫిలిప్పు | ఫిలిప్పు |
| బర్తొలొమయి | బర్తొలొమయి | బర్తొలొమయి | తోమా |
| తోమా | మత్తయి | మత్తయి | బర్తొలొమయి |
| మత్తయి | తోమా | తోమా | మత్తయి |

| | | | |
|---|---|---|---|
| అల్ఫయి కుమారుడైన యాకోబు | అల్ఫయి కుమారుడైన యాకోబు | అల్ఫయి కుమారుడైన యాకోబు | అల్ఫయి కుమారుడైన యాకోబు |
| తద్దయియను లెబ్బయి | తద్దయియను లెబ్బయి | జెలోతే అనబడిన సీమోను | జెలోతే అనబడిన సీమోను |
| కనానీయుడైన సీమోను | కనానీయుడైన సీమోను | యాకోబు సహోదరుడైన యూదా | యాకోబు సహోదరుడైన యూదా |
| ఇస్కరియోతు యూదా | ఇస్కరియోతు యూదా | ఇస్కరియోతు యూదా | ఇస్కరియోతు యూదా |

గమనిక(ఆంగ్లములో):(1) మూడు గుంపులున్నారు (2) ప్రతి లిష్టులో పేతురు మొదటిగా పేర్కొనబడ్డాడు, ఫిలిప్పు రెండులోను, అల్పయి కుమారుడైన యాకోబు మూడులోను. (3) కనానీయుడైన అనే అరామి పదానికి "జెలోతె" అనేది గ్రీకు పదం. (4) అన్ని లిష్టులలోను ఇస్కరియోతు యూదా చివరిలోనే ఉన్నాడు (5) తద్దయి అనేవాడు యాకోబు సహోదరుడైన యూదా అయ్యుండవచ్చు. [2]"జరిగించా"దని డీన్ అన్నాడు.

## సౌలుకు ఎదురు కక్షిగా పౌలు

పాత నిబంధనలోని సౌలు జీవించుట మట్టుకు "తానే." పౌలుకు జీవించునది "క్రీస్తు." సౌలుకు చావనేది అవమానము, చీకటి. పౌలుకైతే చావు "లాభము" మహిమయునై యున్నవి. ఈ యిద్దరు మనుష్యులు, తన పెదవుల మీద "నేను పొందాను" అనే మాటలతో మరణాన్ని సమీపించారు; కాని "నేను పొందానని" పౌలు అన్నదానికంటె సౌలుది ఎంత వ్యత్యాసంగా ఉంది! గుండె బ్రద్దలయ్యే సౌలు యొక్క మృత్యు గీతము, "నేను బుద్ధిహీనుడుగా నడిచాను" అనేది. పౌలుయొక్క హతసాక్షి గీతము, "మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని, విశ్వాసమును కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది...!" అనేది. తన కొరకు జీవించిన సౌలు తన కిరీటాన్ని విసిరి వేశాడు. క్రీస్తు కొరకు జీవించిన పౌలు ఎన్నటికిని కాంతి తగ్గని కిరీటాన్ని పొందాడు. చదివి గుర్తించి, నేర్చుకొనునట్లు దేవుడు మనకు సహాయం చేయును!

J. Sidlow Baxter
*Mark These Men*

## లోకాన్ని వదులు కోవాలా?

ఒక యువకుడు D.L. మూడి యొద్దకు వచ్చి యిలా అన్నాడు: "మిష్టర్ మూడి, నేను క్రైస్తవునిగా ఉండగోరుతున్నాను; అయితే నేను లోకాన్ని వదులుకోవాలా?" మూడి, తన గుణ విశేషాన్ని బట్టి యిలా బదులిచ్చాడు: "యువకుడా, నీవు నిజంగానే క్రైస్తవ జీవితం జీవించినట్లయితే, త్వరలో లోకం నిన్నే వదులుకొంటుంది."

## సువార్త

సువార్తతో ఏమి చేయాలని ప్రశ్న అడగబడినప్పుడు, "నీ శిరమున దానిని ఎరుగు; నీ హృదయమందు దానిని నింపుకో; జీవితంలో దానిని కనుపరచు; లోకములో దానిని వ్యాపింపజేయు"మని ఎవరో ఒకరు సరిగా బదులిచ్చారు.